
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 213 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.28.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# హింసతో ఏం సాధించలేం



అమృత్ తెలంగాణ: హింసాయుత మార్గంలో ఏమీ సాధించలేమనీ, ప్రజాస్వామ్య మార్గంలోనే శాంతియుతంగా ప్రజలకు సేవలందించడానికి వీలవుతుందనీ, ఆ మార్గాన్ని మావోయిస్టులు ఎంచుకున్నందుకు అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు పిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మరో కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు రాష్ట్ర మాజీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న, కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు, మరో కేంద్రకమిటీ సభ్యురాలు సుజాతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో సీఎం పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ విజరుకుమార్, ఎస్ఐబీ ఐజీ బీ సుమతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావోయిస్టు మాజీ అగ్రనేతలను ఆప్యాయంగా పలుకరించిన ముఖ్యమంత్రి వారు ప్రజాస్వామ్యయుతంగా తమ భవిష్యత్ జీవితాన్ని గడపడానికి అజ్ఞాతం వీడి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదే దారిలో మిగితా వారు కూడా వెలుపలికి రావాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణం గా మావోయిస్టులు తమ పంథాను మార్చుకుని ప్రజాస్వామ్య మార్గంలో ప్రజలకు సేవ చేసుకోవడా నికి అనేక మార్గాలున్నాయని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టుల పునరావాసం కోసం, వారు సభ్య సమాజంలో గౌరవప్రదంగా నూతన జీవితాన్ని గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న మావోయిస్టు పునరావాస పథకాలను పరిశీలించి మరింతగా ఈ సహాయాన్ని పెంచడానికి కూడా తాము ఆలోచన చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో ఒక్కో మావోయిస్టు నాయకునితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించారు.

లొంగిపోయిన మావోయిస్టులు తమకు ఒక్కొక్కరికి ఐదెకరాల భూమిని కేటాయించాలని కోరగా... అది సాధ్యం కాదని సీఎం తోసిపుచ్చారు. అలాంటప్పుడు ఒక్కొక్కరికి కోటి రూపాయల రివార్డును ఇవ్వాలని అడగ్గా...... పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జైళ్లలో మగ్గుతున్నమావోయిస్టులను కలిసేందుకు తమకు అనుమతివ్వాలని కోరగా.... దాందేముంది, తప్పకుండా అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మావోయిస్టు పునరావాస పథకాలకు ఆకర్షితులై ఇప్పటి వరకు 598 మంది మావోయిస్టులు లొంగుబాటులో నడిచారని వివరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రస్తుతం నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలవడానికి వెలుపలికి వచ్చారని తెలిపారు

.రక్షణ కల్పించండి-దేవ్‌జీ మావోయిస్టుఅగ్రనేత దేవ్‌జీ మాట్లాడుతూ తాము ఎలాంటి ప్రాణాపాయం లేకుండా లొంగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశం పట్ల కతజ్ఞతలు తెలిపారు. అయితే పునరావాసానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రివార్డు డబ్బును మరింత పెంచాలని కోరారు. తమకు రక్షణ కల్పిస్తూ జనజీవన స్రవంతిలో ముందుకు సాగడానికి తగిన వాతావరణాన్ని కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ముఖ్యమంత్రి, లొంగిపోయిన మావోయిస్టుల రక్షణ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండదనీ, ఆ విషయంలో పోలీస్ అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమావేశం అనంతరం వెలుపలికి వచ్చిన మావోయిస్టు అగ్రనేతలు మీడియాతో ఏమీ మాట్లాడకుండానే వెళ్లిపోయారు.

# ఏపీ ప్రాజెక్టులను అడ్డుకోండి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులను అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా యాజమాన్య నిర్వహణా బోర్డు(కేఆర్ఎంబీ)కు లేఖ రాసింది. ఈ మేరకు వివరాలు తెలియజేస్తూ కేఆర్ఎంబీకి చైర్మెన్ రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు శాఖ నివేదిక పంపింది. సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండానే ఏపీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నదని తెలియజేసింది. తద్వారా ఏపీ పున:వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నదని గుర్తు చేసింది. కృష్ణా జలాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం రూ. 47,776.50 కోట్ల పనులు చేపట్టిందని లేఖలో పేర్కొన్నది. ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టరాదనీ, పథకాలను పొడిగించరాదని కేఆర్ఎంబీ స్పష్టంగా ఏపీకి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాలతో స్పష్టంగా అక్రమ నిర్మాణాలు, కొత్త పథకాలు, పాతవి పొడిగింపునకు సంబంధించి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం సరికాదని ఆందోళన వ్యక్తం చేసింది. తద్వారా కేంద్ర జలశక్తి శాఖ ఇచ్చిన మార్గదర్శకాలను సైతం ఉల్లంఘి స్తున్నదని విమర్శించింది. కొత్త రాష్ట్రమైన తెలంగాణ పలు సమస్యలు, ఇబ్బందులను అనేక సందర్భాల్లో కేంద్రం దృష్టికి

తెచ్చినా పట్టించుకోకపోవడం దారుణమని తెలిపింది. పెన్నా బేసిన్‌లో అక్రమంగా నీటినిల్వ సామర్థ్యాలను పెంచుకుంటూ పోవడం సరికాదని పేర్కొంది. తెలంగాణలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు చేపట్టడం లేదని స్పష్టం చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేఆర్ఎంబీ ఏర్పడిందని తెలిపింది. ఏపీ అభ్యంతరాలు, సమస్యలను మాత్రమే కేఆర్ఎంబీ పట్టించుకుంటున్నదనీ, తెలంగాణ సమస్యలు, ఇబ్బందులు నిర్లక్ష్యం చేస్తున్నదని గుర్తు చేసింది. ఇటీవల ఏపీ ప్రభుత్వం జీవో 203 ద్వారా రూ. 6829 కోట్ల పనులను మంజూరు చేసిందని వివరించింది. రోజుకు మూడు టీఎంసీలు పంప్ చేసేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఏపీ చేపట్టిన విషయాన్ని లేఖలో పేర్కొంది. మొత్తంగా ఇటీవల ఏపీ ప్రభుత్వం రోజుకు 8 టీఎంసీల నీటిని తరలించేలా పనులు మంజూరు చేసిందని తెలిపింది.

# సత్యమే గెలిచింది



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:సత్యమేవ జయతే.... అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం ట్వీట్ చేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఆమెపై మోపిన అభియోగాలను నిరాధారమైనవిగా పేర్కొంటూ న్యూఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేసిన నేపథ్యంలో శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. మద్యం కేసులో తనపై అనవసరంగా నిందలేశారనీ, అలా నిందలేసిన వారు ఇప్పుడేమంటారు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్ పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓటమికి లిక్కర్ పాలసీ కేసు కారణమన్నట్టుగా ఆ ట్వీట్ ఉందని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. తన అరెస్ట్ ఎన్నికల అనంతరం జరిగిందనీ, బీఆర్ఎస్ ఓటమికి ఉద్యోగాలు, ఇండ్లు ఇవ్వకపోవడం, ఉద్యమ ద్రోహులకు టికెట్లు ఇవ్వడం, అహంకారమే కారణమని అన్నారు.

కడిగిన ముత్యంలా వస్తాననీ తాను చెప్పినట్టుగానే తీర్పు వచ్చిందని ఆమె గుర్తుచేశారు. కేసును ఎదుర్కొంటున్న సమయంలో తనకు అండగా నిలిచిన తన అత్తమామలకు, భర్తకు, ఆ కుటుంబంలోని సభ్యులందరికీ కవిత ధన్యవాదాలు తెలిపారు. కష్టసమయంలో అండగా నిలిచిన తన తల్లిదండ్రులకూ ధన్యవాదాలు తెలిపారు. కోర్టు తీర్పు సంతోషం కలిగించినా, ఐదున్నర నెలలు తనను కుటుంబానికి దూరం చేశారనీ, అవమానాలు, బాధ, వ్యక్తిత్వ హననం చేశారనీ, ఆ నష్టం ఎవరు భర్తీ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎన్ని కోట్లు ఇచ్చినా ఆ అవమానం, సమయం తిరిగి రాదన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేసేలా చూస్తే ప్రజలు హర్షించరనీ, వాస్తవాలు అంగీకరించి కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. కేసును ఎదుర్కొంటున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం తనకు సహకరించలేదనీ, బీజేపీ చేసిన తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవడంలో విఫలమైందని అన్నారు. పార్టీ స్థాపించబోయే రెండు నెలల ముందు తీర్పు రావటం తనకు ప్రకృతి ఆశీర్వాదంగా భావిస్తున్నట్టు తెలిపారు.

మద్యం కేసులో ఉన్న వారందరికి క్లీన్ చిట్ రావటాన్ని కవిత స్వాగతించారు. ఆ కేసు విషయంలో తన కుటుంబానికి అన్యాయం జరిగిందనీ, ప్రతి విచారణ సందర్భంగా కార్యకర్తలే తనకు నైతిక స్థైర్యం ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యకర్తల బలంతోనే కర్తవ్యం కోసం ముందుకెళు తున్నట్టు చెప్పారు. తనపై కేసు బీఆర్ఎస్‌పై బీజేపీ కక్ష సాధింపు కోసం కాదా? అని ఆమె కేటీఆర్‌ను ప్రశ్నించారు. తాను జైలుకు వెళ్లాక తన కోసం బీఆర్ఎస్ పెద్ద నాయకులెవరూ నిలదీయలేదన్నారు. బతుకమ్మను ఎత్తుకుని జాతి సంస్కృతిని తెలిపిన బతుకమ్మ స్థానంలో లిక్కర్ బాటిల్ ఎత్తుకున్నట్టు బీజేపీ సోషల్ మీడియా అవమానిస్తుంటే బీఆర్ఎస్ సోషల్ మీడియా ఏమైంది? అని ప్రశ్నించారు. కోర్టు తీర్పును తమకు అనుకూలంగా మలుచుకుని పార్టీ ఓటమిని తన మెడలో వేయాలని బీఆర్ఎస్ చూస్తున్నదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఇప్పటికైనా సమీక్షించుకుని తప్పులు ఎక్కడ జరిగాయో తెలుసుకుని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆమె సూచించారు. బీఆర్ఎస్ మాదిరిగా తనకు సైన్యం లేదనీ, పిడికెడు మందితోనే ప్రజల పక్షాన పోరాడుతున్నట్టు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేననీ, అందుకే బీజేపీ మాట్లాడిందే బీఆర్ఎస్ మాట్లాడుతున్నదని కవిత ఆరోపించారు.

# క్రీడలు విద్యార్థుల అధ్యయనాలపై ప్రతికూల ప్రభావాలు .

ప్రధానంగా గాయాలు, సమయ కొరత మరియు ఒత్తిడి వల్ల వస్తాయి. ఇవి చదువు ఆలస్యం, పరీక్షలు మిస్ అవ్వడం వంటివి కలిగిస్తాయి. గాయాల ప్రభావంక్రీడా గాయాలు 65.8% విద్యార్థుల అధ్యయన ప్రదర్శనను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. అసైన్‌మెంట్లు ఆలస్యం (96%), క్లాసులు మిస్ (86%), పరీక్షలు మిస్ (88%) వంటివి జరుగుతాయి.సమయ నిర్వహణ కష్టాలుక్రీడలు అధిక సమయం తీసుకుంటాయి, చదువుకు శ్రద్ధ తగ్గుతుంది మరియు గ్రేడులు పడిపోతాయి. డ్యూయల్ ఒత్తిడి వల్ల ఫోకస్ తగ్గి, అకడమిక్ పెర్ఫార్మెన్స్ ప్రభావితమవుతుంది.మానసిక ఒత్తిడిగాయాలు ఒత్తిడి (94%), డిప్రెషన్ (76%) పెంచుతాయి, ఇది చదువును ప్రభావితం చేస్తుంది. యూనివర్సిటీ మొదటి సంవత్సరంలో 54% గాయాలు జరిగి, మునుపటి గాయాలు కొత్తవి పెంచుతాయి.పరిహారాలుసమతుల్య షెడ్యూల్, గాయ నివారణ, మెంటల్ హెల్త్ సపోర్ట్ అవసరం. స్కూళ్లు మెడికల్, అకడమిక్ సపోర్ట్ పెంచాలి.

క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపకారపడతాయి. అయితే, ఆరోగ్య సమస్యలు, సమయ నిర్వహణ కష్టాలు వంటి ప్రతికూల ప్రభావాలు కూడా ఉండవచ్చు. శారీరక ప్రయోజనాలుక్రీడలు విద్యార్థుల శరీరాన్ని బలోపేతం చేస్తాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు ఎముకల దృఢత్వాన్ని పెంచుతాయి.అలసట తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.మానసిక ప్రయోజనాలుక్రీడలు ఒత్తిడి, ఆందోళనను తగ్గించి, ఆత్మవిశ్వాసం, సర్దుకుపోవడ క్షమతను పెంచుతాయి. టీమ్‌వర్క్, లీడర్‌షిప్, క్రమశిక్షణ వంటి నైపుణ్యాలు అలవాటు చేస్తాయి.చదువుపై ప్రభావంక్రీడలు ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని మెరుగుపరచి, చదువులో మంచి ఫలితాలు ఇస్తాయి. లక్ష్యాలు నిర్దేశించే అలవాటు, సమయ నిర్వహణ మెరుగవుతాయి.ప్రతికూల ప్రభావాలుఅధిక క్రీడలు గాయాలకు దారి తీస్తాయి, ఇది చదువును ప్రభావితం చేస్తుంది. సమయం లేకపోవడం వల్ల ఒత్తిడి, బర్నౌట్ సమస్యలు వస్తాయి.సమతుల్య సలహావిద్యార్థులు చదువుతో క్రీడలను సమతుల్యం చేసుకోవాలి. తెలంగాణలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోంది.

క్రీడలు, చదువు రెండింటినీ సమతుల్యం చేసుకోవడం సాధ్యమే, ముఖ్యంగా సమయ నిర్వహణ మరియు ప్రాధాన్యతలతో.సమయ నిర్వహణ చిట్కాలుటైమ్ బ్లాకింగ్ వాడండి: చదువు, క్రీడలకు నిర్దిష్ట సమయాలు కేటాయించండి. పోమోడోరో టెక్నిక్ (25 నిమిషాలు చదువు, 5 నిమిషాలు రెస్ట్) ఉపయోగించండి.చదువు సాధనా పద్ధతులుఆక్టివ్ లెర్నింగ్: నోట్స్ సమ్మరైజ్ చేయండి, ఫ్లాష్‌కార్డులు వాడండి. షార్ట్ సెషన్లలో ఎక్కువ ఫోకస్ పెట్టండి. మానసిక ఆరోగ్య ంమైండ్‌ఫుల్‌నెస్: 5-10 నిమిషాలు డీప్ బ్రీతింగ్ చేయండి, ఒత్తిడి తగ్గించండి. రోజువారీ షెడ్యూల్ పాటించి బర్నౌట్ నివారించండి. అదనపు సలహాలుప్రాధాన్యతలు నిర్ణయించండి, టీచర్లు/కోచ్‌లతో మాట్లాడండి. తెలుగు మీడియాలో కూడా చదువు-క్రీడల సమతుల్యతపై సలహాలు ఉన్నాయి.



ఎస్ అమృత్ (సీనియర్ జర్నలిస్టు)

# నటుడు విజయ్‌కి షాక్..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్‌కు భారీ షాక్ తగిలింది. విజయ్ నుంచి విడాకులు కావాలని కోరుతూ ఆయన భార్య సంగీత.. చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఒక సినీ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధమే కారణమని విడాకుల పిటిషన్‌లో సంగీత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణకు అంగీకరించిన కోర్టు ఏప్రిల్ 20న కోర్టుకు రావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.

# ఇచ్చోడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఇచ్చోడ పాఠశాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది

## ఎమ్మెల్యే అయిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చొడ మండల కేంద్రంలో గల్లగూడా పాఠశాలలో నూతనంగా సైన్స్ ల్యాబ్ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి గోడం నగేష్ గ మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ. 21 లక్షలతో నిర్మించబడే సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే అయిన ఈ పాఠశాల యొక్క పూర్వ విద్యార్థిని అని అన్నారు. ఈ పాఠశాలలో ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని అన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు



చేయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించాలి

## : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.





బ్యాంకుల సేవలపై ఉన్నత అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ బ్యాంకుల సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, 2025–2026 సంవత్సరపు త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అన్ని బ్యాంకుల ద్వారా 8409.62 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. 64.56 లక్ష్యాన్ని సాధించినట్లువివరించారు. బ్యాంకులుప్రజలఉన్నతికిమరింత తోడ్పాటును అందించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాలు, సబ్సిడీ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంకులు అందించే పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బీఐ ఎజిఎం రాములు, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగా మాత బోనలా ఉత్సవాలు

## ఆడపడుచుల రాకతో సందడిగా మారిన గంగా పుత్రుల ఇండ్లు...ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న నర్సాపూర్ జి





గంగమ్మ వద్దకు బోనాలతో బయలుదేరిన గంగపుత్రులు

నిర్మల్ నర్సాపూర్ (జి) ఫీబ్రవరి 27 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో నిర్వహించిన గంగామాత బోనాల ఉత్సవాలు భక్తిభావంతో పాటు ఆత్మీయతను పంచాయి. ఈ వేడుకల్లో గంగపుత్ర కులస్తుల పుట్టింటి ఆడపడుచులే ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఏ ప్రాంతంలో స్థిరపడినా, గంగామాత బోనాల పండుగ వచ్చిందంటే చాలు గంగపుత్రుల ఆడపడుచులందరూ తమ సొంత గ్రామానికి చేరుకోవడం ఇక్కడి ప్రత్యేకత. తమ పుట్టింటి వారితో కలిసి, సంప్రదాయబద్ధంగా నెత్తిన బోనాలు ధరించి వారు ఊరేగింపులో పాల్గొన్న తీరు అందరినీ ఆకట్టుకుంది. గంగాదేవికి బోనం సమర్పించి, తమ పుట్టిల్లు, మెట్టినిల్లు చల్లగా ఉండాలని వారు మొక్కులు చెల్లించుకున్నారు. మంగళహారతులు, డప్పు వాయిద్యాల మధ్య పురవీధుల్లో సాగిన ఈ ఊరేగింపుతో నర్సాపూర్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తమ ఆడపడుచులరాకతోగంగపుత్రుల ఇళ్లన్నీ సందడిగా మారాయి. ఈ ఉత్సవం కేవలం దైవ కార్యమే కాకుండా, కుటుంబ అనుబంధాలను బలపరిచే వేదికగా నిలిచింది

# పదవ తరగతి విద్యార్థుల్లో 'ప్రేరణ' నింపిన ఆనందిత ఫౌండేషన్

## - బైంసాలో ఘనంగా 'పరీక్షల సంసిద్ధత' అవగాహన సదస్సు......

## - హాజరైన వెయ్యికి పైగా విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు.......




టెన్త్ విద్యార్థులకు ప్రేరణత్మక సెషన్ లో డాక్టర్ సురేష్ అల్లాడి



హాజరైన టెన్త్ క్లాస్ విద్యార్థులు



నిర్మల్ జిల్లా భైంసా, ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని మండల విద్యాధికారి పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసా పట్టణంలోని సూరలోక గార్డెన్ ప్రాంగణంలో ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ మరియు మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి (ఎస్ఎస్సి ) విద్యార్థుల కోసం "పరీక్షల సంసిద్ధత -- ప్రేరణ తరగతులు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సుభాష్, మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైన దశ అని, ప్రణాళికాబద్ధమైన చదువుతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. నిరంతర సాధన, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తూ భైంసా మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

లిఒత్తిడినిలిజయించాలి డాక్టర్లిసురేష్ అల్లాడిలి ( సైకియాట్రిస్ట్ )

ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ అల్లాడి విద్యార్థులకు పరీక్షల సమయంలో కలిగే ఒత్తిడి, ఆందోళనలను ఎలా అధిగమించాలో వివరించారు. "పరీక్ష అంటే భయం కాదు, అది మీ ప్రతిభను చాటుకునే అవకాశం" అని పేర్కొంటూ.. సరైన నిద్ర, సమతుల్య ఆహారం, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు.

సంకల్ప బలమే విజయం: జెసి వాడేకర్ లక్ష్మణ్

ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ప్రెసిడెంట్,మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉద్బోధించారు.

నిపుణుల మార్గదర్శనం:

కార్యక్రమంలో సబ్జెక్ట్ నిపుణులు కె. రమేష్ మోటివేషన్ స్పీకర్,గంగుల చిన్నన్న (తెలుగు), వర్మ (గణితం), చీ.కనకరాజు ( ప్రధాన ఉపాధ్యాయులు ) తదితరులు పరీక్షల రాత విధానం, టైమ్ మేనేజ్మెంట్ మరియు రివిజన్ పద్ధతులపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సైకాలజిస్ట్ అనిల్ దూగ్గే, స్పీకర్లు రాజేష్, గంధం సాయినాథ్ తమ ప్రసంగాలతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1000 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన ఆనందిత ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

# చెంచుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్డీటీతో ఒప్పందం

అచ్చంపేట :అమృత్ తెలంగాణ: చెంచు పెంటల్లో ఆదివాసీ చెంచులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జనధన్ పథకంలో కేటాయించిన లబ్ధిదారుల ఇండ్లను రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ తో నిర్మాణాలను ఎంవోయూ కుదుర్చుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఐటీడీఏ, గృహ నిర్మాణా శాఖల అధికారులు, ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ చెంచుల ఇండ్ల నిర్మాణాలు,చెంచు ప్రజల సమగ్ర సర్వే నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వంచెంచు పెంటల్లో చెంచు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినప్పటికీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్వయంగా ఇండ్లు నిర్మించుకోలేకపోతున్నందున అర్హులైన చెంచు ప్రజలకు ఇల్లు నిర్మించాలనిఉద్దేశంతో ఆర్డిటిసంస్థతోఒప్పందంకుదుర్చుకుంటున్నట్లు

# "పీస్ హబ్" గా తలమడుగు!

## సి.వి. రమణ రెడ్డి 9440381697



ఆదిలాబాద్ జిల్లాలో వ్యూహాత్మక స్థానంలో ఉన్న తలమడుగు మండలం, దశాబ్దాలుగా గంగా–జమునా తెహజీబ్‌కు (మత సామరస్యం) నిలువుటద్దంగా నిలుస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం మండల జనాభా సుమారు 35,273 కాగా, ప్రస్తుత అంచనాల ప్రకారం ఇది 38,000 మార్కును దాటింది. ఇందులో సుమారు 82% హిందువులు, 15% ముస్లింలు, 3% ఇతర మతస్థులు ఉన్నారు. ఈ జనాభా వైవిధ్యం ఉన్నప్పటికీ, 1990ల కాలంలో జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో అక్కడక్కడా ఉద్రిక్తతలు కనిపించినా, తలమడుగు మాత్రం అచంచలమైన శాంతితో విరాజిల్లింది. ఇక్కడి సుమారు 22కు పైగా రెవెన్యూ గ్రామాల్లో మసీదులు, దేవాలయాలు ఒకే వీధిలో ఉండి, భిన్న సంస్కృతుల కలయికను చాటుతున్నాయి.


గత ప్రభుత్వాల కాలంలో ముఖ్యంగా 1990 – 2014 మధ్య, తలమడుగు మండలం మౌలిక సదుపాయాల కంటే సామాజిక బంధాలను పటిష్టం చేసుకోవడంపై దృష్టి సారించింది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన 'శాంతి కమిటీలు' మరియు 'గ్రామ రక్షణ దళాలు' కుల మతాలకు అతీతంగా పనిచేశాయి. 2004–2014 మధ్య కాలంలో అమలు చేసిన ఉపాధి హామీ పథకం, మహిళా సంఘాల ఏర్పాటు, ఆర్థికంగా ప్రజలను దగ్గర చేసింది. హిందూ, ముస్లిం మహిళలు ఒకే సంఘంలో సభ్యులుగా ఉండి ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం వల్ల మతపరమైన అడ్డుగోడలు తొలగిపోయాయి. అప్పట్లో ప్రారంభమైన ఆర్థిక సమన్వయమే నేటి సామరస్యానికి పునాది వేసింది.

2014 తర్వాత, ముఖ్యంగా 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం తలమడుగు పాలనా స్వరూపం మారింది. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న 'మన ఊరు – మన బడి' మరియు 'మిషన్ భగీరథ' వంటి పథకాలు ఎటువంటి మత వివక్ష లేకుండా ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. గణాంకాల ప్రకారం, మండలంలోని 95% పైగా మైనారిటీ కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందుతున్నాయి. 'షాదీ ముబారక్' మరియు 'కళ్యాణ లక్ష్మి' పథకాల అమలులో ఈ మండలం 98% పారదర్శకతను కనబరిచి, జిల్లాలోనే అగ్రగామిగా నిలిచింది. పండుగ కానుకల పంపిణీ రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకల ద్వారా ప్రభుత్వం సామాజిక సమగ్రతను మరింత బలపరిచింది.

చట్టబద్ధమైన పాలనలో తలమడుగు ఒక విజయగాథ. గత పదేళ్లలో ఈ మండలంలో ఒక్కటంటే ఒక్క మతపరమైన ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాకపోవడం ఇక్కడి ప్రజల సంస్కారానికి నిదర్శనం. సోషల్ మీడియా యుగంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా స్థానిక పోలీసులు, యువజన సంఘాలు నిర్వహిస్తున్న 'డిజిటల్ అవేర్‌నెస్' కార్యక్రమాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. తలమడుగు మండలం కేవలం అంకెల్లోనే కాదు, ఆత్మీయతలోనూ నంబర్ వన్. గత పాలకుల సామాజిక భద్రత, ప్రస్తుత పాలకుల సమగ్ర అభివృద్ధి కలిసి తలమడుగును ఒక "పీస్ హబ్" గా తీర్చిదిద్దాయి.

# హోలీ పండుగను శాంతియుతంగా జరుపు

## కోవాలీ : హిందూ ఉత్సాహ సమితి బైంసా



ఇందు ఉత్సాహ కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 27అమృత్ తెలంగాణ హిందూ బంధువులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తుహోలీ పండుగ కామ దహనం పూజ కార్యక్రమం పౌర్ణమి వచ్చే సోమవారం రోజు సాయంత్రం ఐదు 5: 32 నిమిషాలకు వస్తున్నది కావున కామ దాహన కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించుకుని రంగోలి కార్యక్రమం మంగళవారం రోజునా చేసుకోవాలని మన వేద పండితులు బబ్రు మహారాజు గారు చెప్పడం జరిగినది అదేవిధంగా మంగళవారం రోజునా మధ్యానం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చంద్రగ్రహణం ఉంది కావున మన మందిరాలను మూసి ఉంచాలని అదేవిధంగా వృద్ధులు గర్భిణులు గ్రహణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా మన హోలీ రంగోలి కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని హిందూ ఉత్సవ సమితి కోరుకుంటుందీ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తలోడ్ శ్రీనివాస్, వేద పండితులు పాల్గొన్నారు

# చెరువుల మరమ్మత్తులకు చర్యలు తీసుకోండి

## సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్......



సంబంధిత అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలోని చెరువులు పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచించారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలలో జిల్లా పేరును గొప్పగా నిలిపారు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




సీఎం కప్ లో విజయలు సాధించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 27 రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి, జిల్లా పేరును నిలబెట్టారని, కలెక్టర్ అభిలాష అభినవ్ సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని అన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు వచ్చాయని తెలిపారు. ఈ ఫలితాలు జిల్లా క్రీడాకారుల అద్భుత ప్రతిభకు కొలమానమని పేర్కొన్నారు. ఇందుకు గానూ, యువజన క్రీడల శాఖ అధికారులకు, కోచ్ లకు, ఉపాధ్యాయులకు, క్రీడల్లో ప్రోత్సహించినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# బైంసా మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన డాక్టర్ సఫా పండరి

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ బైంసా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ తూము దత్తాత్రి,నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాఫ పండరి, ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్ కే డబ్ల్యు హెచ్ ఆర్ సి జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్, వివిధ మండలాల ప్రతినిధులు టి వెంకటేష్, గోవింద్, స్వామి, ప్రకాష్, సాయి కిరణ్, పలువురు పాల్గొన్నారు



బైంసా మున్సిపల్ చైర్మన్ తూము దత్త్రాద్రి ని సన్మానించిన దృశ్యం

# నిర్మల్ జిల్లా కేంద్రంలో జిఎస్ రెడ్డి మెడికల్ -- జనరల్ స్టోర్ ప్రారంభం....

నిర్మల్ / ఫిబ్రవరి 27 ( అమృత్ తెలంగాణ ). నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గాం చౌరస్తా కోర్టు రోడ్డులో జి ఎస్ రెడ్డి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ శుక్రవారం రోజు మెడికల్ దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షులు అరవింద్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, కోశాధికారి బద్రి శ్రీనివాస్ లు ప్రారంభించారు. నిర్మల్ జిల్లా కేంద్రవాసులకు అత్యుత్తమ సేవలందించడానికి, పేద ప్రజల కొరకు, బడుగు బలహీన వర్గాల కొరకు సేవలందించడానికి జి ఎస్ రెడ్డి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభించడం జరిగిందని మెడికల్ యజమాని గడ్డం శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఈ సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.. ప్రియాంక, డాక్టర్ నాగరాజు, కుంటోల్ల వెంకటస్వామి, ఈ, పురుషోత్తం. కే వసంత్, కేకాంతయ్య, బొబ్బిలి ప్రసాద్, ఎస్ జగదీశ్వర్ , కమలాకర్ కదంబ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో అంకితభావం చూపాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## 65 మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌ల పంపిణీ




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 'భూ భారతి'లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో, రెండవ విడతలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 65 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్‌తో కలిసి ఆయన ధ్రువపత్రాలను, లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, భూ రికార్డుల ప్రక్షాళనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందని వివరించారు. రెండవ విడతలో కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 65 మంది అభ్యర్థులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వహించాలని కోరారు. క్షేత్రస్థాయిలో భూముల కొలతలు, రికార్డుల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారంలో సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎంపికైన వారు వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే విభాగం అధికారులు, సిబ్బంది, శిక్షణ పొందిన సర్వేయర్లు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ఎస్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోషకాహార భోజనం అందించాలని పేర్కొన్నారు.

మారుమూల గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య, రవాణా సదుపాయాల లభ్యతపై అధికారులను ఆరా తీశారు. ప్రతి తాండాకు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని, గిరిజన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి తాండాకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు, గిరిజనుల అటవీ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో జాప్యం లేకుండా వేగవంతం చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాల ఫలాలు నేరుగా గిరిజన గూడాలకు చేరేలా యంత్రాంగం చురుకుగా పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో గిరిజనుల సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కమిషన్ సూచనల మేరకు గిరిజన ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం, పథకాల సమర్థ అమలుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

సమావేశానికి ముందు కమిషన్ సభ్యులకు కలెక్టర్, ఎస్పీ పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, అటవీ శాఖాధికారి చిన్న విశ్వనాథ్ భూసరడ్డి, అదనపు ఎస్పీ మౌనిక, ఆర్డీవో స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 27: పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మెట్పల్లి టి. మోహన్ ను మున్సిపల్ లైసెన్స్ ఇంజనీర్లు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందించి పదవీ విరమణ తర్వాత ఆయన జీవితం సంతృప్తికరంగా, ప్రశాంతంగా ఉండాలని మున్సిపల్ లైసెన్స్ ఇంజనీర్లు ఆకాంక్షించారు. ఎర్. మొహమ్మద్ మొహీద్, ఎర్. మొహమ్మద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటిని యువతి ఉద్యోగం సాధించింది

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పట్టుదల ఉంటే సాధించనిది ఏమీ లేదు.. చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. హర్షద పాటిల్. ఆదిలాబాద్ పట్టణంలోని రణదీవ్ నగర్ కాలనీ లో నివాసముంటున్న హర్షద పాటిల్ పేదరికం నుంచి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. తండ్రి భారత్ పాటిల్ తల్లి శోభ పాటిల్ కు మూడో సంతానం హర్షద పాటిల్ తండ్రి కూలినాలు చేసి చదివించారు. తండ్రి కష్టాన్ని గమనించిన హర్షదా పాటిల్ ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకుంది ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన తర్వాత గ్రూపు వన్ లాంటి పరీక్షల్లో ర్యాంకు సాధించి పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు వెళుతుంది. రణధీవ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఆమె ఇంటర్మీడియట్ లో ఎం ఎల్ టి వోకేషనల్ కోర్సు తీసుకుని 88.5% మార్కులు సంపాదించింది అంతటితో ఆమె ఆగకుండా ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో ముందుకెళ్లింది. మొదట ఉట్నూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో ఔటసోరసింగ్ బేసెస్ కింద ల్యాబ్ టెక్నీషియన్ గా జాయిన్ అయింది. ఆమె ఉద్యోగం చేస్తున్న సమయంలో ఈఎస్ఐలో గవర్నమెంట్ కాంట్రాక్ట్ పోస్ట్ లు పడడంతో ఆమె దరఖాస్తు చేసుకుంది 200 మంది వరకు దరఖాస్తులు చేసుకోగా 200 మంది అభ్యర్థుల్లో హర్షద పాటిల్ మొదటి స్థానంలో ర్యాంకు సంపాదించి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగాన్ని సంపాదించుకుంది. ఎంత కష్టమైనా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించుకోవాలని ఆమె పట్టుదలతో



ఉంది అదే సమయంలో ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషియన్ల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆమె దరఖాస్తు చేసుకుంది అయితే ఆమె జోన్ పరిధిలోని రాజ కోటాల్లో శీఅవ-2 (ధ్రుఘిథ్రు ఓశీఅవ) మూడవ ర్యాంకు సంపాదించుకుంది. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల జగిత్యాలలో ల్యాబ్ టెక్నీషియన్ Gr. II ఉద్యోగం సంపాదించింది ప్రస్తుతం ల్యాబ్ టెక్నీషియన్ గా జగిత్యాలలో పనిచేస్తుంది ఆమె. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ హర్షద పాటిల్ ఆరోగ్యజ్యోతి తో మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదని ఆమె తెలిపారు ఎన్నో కష్టాలు అనుభవించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించానని ఆమె తెలిపారు పేద ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలంటే తను గ్రూప్ వన్ లో ర్యాంకు ఖచ్చితంగా సంపాదించి పేదలకు సేవ చేస్తానని తెలిపారు.

# ఫస్ట్ ఇన్ మ్యాథ్స్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## విద్యార్థుల్లో గణిత భయం పోగొట్టి, ఆసక్తి పెంపొందించడమే ప్రధాన లక్ష్యం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిది జిల్లా కేంద్రంలోని బాలక్ మందిర్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఫస్ట్ ఇన్ మ్యాథ్స్' పేరుతో వినూత్న పైలెట్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణితం పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి, ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గణితం ఒక క్లిష్టమైన విషయం కాదని, సరైన పద్ధతిలో నేర్పితే అది అత్యంత ఆసక్తికరమైన, ఉపయోగకరమైన శాస్త్రమని పేర్కొన్నారు. విద్యార్థులు లెక్కలను కేవలం పరీక్షల కోసం కాకుండా, జీవిత నైపుణ్యాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫస్ట్ ఇన్ మ్యాథ్స్ కార్యక్రమం ద్వారా సంకలనం, వ్యవకలనం, గుణకారం, భాగహారం వంటి ప్రాథమిక గణిత అంశాలను డిజిటల్ విధానాలు, ఆటల రూపంలో బోధించనున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా 6వ, 7వ, 8వ తరగతి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ శిక్షణను రూపొందించామని తెలిపారు. నెలరోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిల్లాలోని మరిన్ని పాఠశాలలకు విస్తరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, లెక్కలపై పట్టు సాధించేందుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంఓ లక్ష్మణ్, అసిస్టెంట్ ఏఎంఓ అజయ్, కార్యక్రమ నిర్వాహకులు నిఖిల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు వంశీ పిట్టల

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 27 మండల కేంద్రానికి చెందిన జెల్లా సంతమల్లు అనే వ్యక్తికి కాలి గాయానికి అత్యవసరంగా సర్జరీ చేయాలని ూదీంజవ రక్తం కావాలని మెట్టుపల్లి సాయి సంజీవని హాస్పిటల్ వారు తెలపగా, మిత్రుడి ద్వారా విషయంతెలుసుకొని వెంటనే సమయానికి అక్కడికిచేరుకొని అతిఅరుదుగా దొరికే ూదీంజవ రక్తాన్ని ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు వంశీ పిట్టల రక్తాన్ని అందించారు..ఆ కుటుంబానికి ధైర్యంచెప్పి, రక్తదానంచేసిన పిట్టల వంశీని ఆ కుటుంబసభ్యులు,బంధువులు



కృతజ్ఞతలు తెలిపగా, సేవాకార్యక్రమాల్లో ఎప్పుడూ చురుగ్గాపాల్గొనే వంశీని పలువురు ప్రశంసించారు ..

# దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు..

ముధోల్ : ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో శుక్రవారం రాత్రి దోమల నివారణ కు సర్పంచ్ దొడ్డి కింది సర్వేష్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఆయా గల్లీలో ఫాగింగ్ తో దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. దోమలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ చెప్పారు.

# అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా కోరుట్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.






జగిత్యాల ( కోరుట్ల) అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 27: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా కోరుట్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ ఆలైవ్" ఎ కాంపెయిన్ ఫర్ సఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని, ఫస్ట్ ఫేజ్ ని వియవంతగా పూర్తి చేసుకొని రెండవ ఫేజ్ ని ఈ ఈ నెల 22 నుంచి 28 వరకు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా ఈరోజు వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, చూపు లోపం కూడా ఒక కారణమని అని ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్.ఐ చిరంజీవి, డాక్టర్ లు సంపత్ కుమార్ ,సుమన్, సమీర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, కార్యదర్శి ,పోలీస్ సిబ్బంది, సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# బాసర లో ఘనంగా శ్రీబీరప్ప విగ్రహ ప్రతిష్టాపన

## మహోత్సవ కార్యక్రమం నికి హాజరైన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి...



బాసర లో బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బాసర ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ బాసర మండల కేంద్రంలో బీరప్ప విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవమైన బీరప్ప విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు ఈమహోత్సవకార్యక్రమంలోవీడీసీ అధ్యక్షులు లింగరావు,ఓంకార్ దేశాయి,సంజుపటిల్, కురేమే బాబు, కూరమే ఎర్రన్న, కూరమే రాజు, కురేమే రెడ్డి, కూరమే గంగన్న, నాగన్న, నాగన్న,నాగన్న, పెద్ద రాజన్న, బీరప్ప,మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, పోతన్న,జంఘం రాజేందర్ మరియు గ్రామస్థులు ఉన్నారు.

# సరిహద్దులు దాటుతున్న ఇసుక



రాజోలి :అమృత్ తెలంగాణ: జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల సరిహద్దులో ఉన్న సుంకేసుల బ్యారేజ్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు ఇష్టానుసారంగా అక్రమ ఇసుక రవాణా అవుతోంది. ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు వరుస పెట్టి సరిహద్దును దాటుతున్నాయి. ఈ అక్రమ ఇసుక ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడే అవకాశం అధిక సంఖ్యలో ఉంది. కానీ అధికారులు చూసి కూడా పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ రవాణా ఇప్పటిది కాదు.. గత కొన్ని నెలలుగా తండోపతండాలుగా ఏపీకి తరలుతోంది. ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక లేక లబ్దిదారులు నానా తంటాలు పడుతుంటే.. చెక్ పోస్టుల వద్ద ఉన్న అధికారులు మాత్రం నిమ్మకునీరత్తెనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.

రాత్రి అయితే చాలు.!

అర్ధరాత్రి నుంచి వేకువజాము వరకు సుంకేసుల బ్యారేజ్ పై తిరిగేవి అక్రమ ఇసుక రవాణా వాహనాలే. తప్పిదారి ఏ వాహనమైన బ్యారేజ్ పై నుండి వస్తే అతికష్టంమీద గమ్యానికి చేరుకునే పరిస్థితి ఉంటుంది. ఎందుకంటే మోతాదుకు మించి ఓవర్ స్పీడ్ తో వాహనాలు రాకపోకలు జరుగుతాయి. వెంటనే అధికారులు స్పందించి సరిహద్దు దాటుతున్న అక్రమ ఇసుక రవాణానుఅడ్డుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి రండి .

## పాంగ్రి గ్రామస్తులు కలిసి ప్రజా ట్రస్ట్ చైర్మన్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు



ప్రజా ట్రస్ట్ చైర్మన్ కు పత్రికను అందజేస్తున్న పాంగ్రి గ్రామస్తులు

నిర్మల్ జిల్లా పాంగ్రి ఫిబ్రవరి 27 అమృత్ తెలంగాణ పాంగ్రీలి గ్రామస్థులు శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమనికి విచ్చేయాలని మర్యాదపూర్వకంగా గ్రామస్థులు మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆహ్వాన పత్రిక ను ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాంగ్రి గ్రామస్తులు పాల్గొన్నారు

# అలాంటి వారికే అవకాశాలు ఎక్కువంటున్న నిధి అగర్వాల్..!



స్లో అండ్ స్టడీ విన్స్ ద రేస్ అనే ఫార్ములాతో వస్తున్న అవకాశాలను చేసుకుంటూ వెళ్తుంది ఉత్తరాధి భామ నిధి అగర్వాల్. అక్కినేని బ్రదర్స్ నాగ చైతన్య అఖిల్ ఇద్దరితో సినిమాలు చేసిన నిధి అగర్వాల్ ఆ సినిమాలు నిరాశపరచడంతో కెరియర్ రిస్క్ లో పడ్డది. ఆ టైం లోనే పూరీ జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్ అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ నభా నటేష్ ఉన్నా కూడా నిధి గ్లామర్ షోకి ఎక్కువ మార్కులే పడ్డాయి. ఆ సినిమాతో కెరియర్ జోష్ వచ్చినా ఆ తర్వాత మళ్లీ యదావిధిగానే ఆఫర్లు లేకుండాపోయాయి. ఇక ఖాళీగా ఎందుకని గల్లా అశోక్ తొలిపరిచయంగా చేసిన హీరో సినిమాలో నటించింది నిధి అగర్వాల్. ఈ గ్యాప్ లో కోలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ జయం రవి శింబు లాంటి స్టార్ హీరోలతో నటించి క్రేజ్ తెచ్చుకుంది. తెలుగులో కన్నా తమిళంలో ఎక్కువ పాపులర్ అయ్యింది నిధి అగర్వాల్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన సినీ జర్నీపై స్పందిస్తూ.. సినిమాల్లో 20 శాతం నటనకు 80 శాతం అందానికి ప్రాముఖ్యత ఉంటుందని చెప్పింది. కేవలం టాలెంట్ ఉంటేనే ఛాన్సులు వస్తాయంటే తాను ఒప్పుకోను..

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!




బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కించింది. 'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.




# బ్యూటీ విత్ టాలెంట్.. లైగర్ భామ షైనింగ్..



బాలీవుడ్ అందాల భామ అనన్యా పాండే ఇటీవలే రౌడీ బోయ్ విజయ్ దేవరకొండతో లైగర్ సినిమాలో నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా పాన్ ఇండియా రిలీజైంది. సినిమా అంచనాలకు తగినట్టుగా లేకపోవడంతో బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అనన్యా పాండే కూడా సినిమా రిజల్ట్ తో డీలా పడ్డది. లైగర్ తో సౌత్ లో సత్తా చాటాలని అనుకున్న అమ్మడికి సినిమా ఫెయిల్యూర్ షాక్ ఇచ్చింది. అంతేకాదు లైగర్ హిట్ కొడితే తెలుగులో వరుస సినిమాలు చేయాలని అనుకున్న ఆలోచనలకు బ్రేక్ పడేలా చేసింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్యా పాండే చేసిన మూడు నాలుగు సినిమాలకే బ్యూటీ విత్ టాలెంట్ అనిపించుకుంది. లైగర్ సూపర్ హిట్ అయితే ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడం అమ్మడికి తెలుగులో మరో ఛాన్స్ రాకుండా చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కో గయే హమ్ కహన్ డ్రీం గర్ల్ 2 సినిమాల్లో నటిస్తుంది అనన్యా పాండే. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లకు అమ్మడు ఓకే అనేస్తుంది. గెహ్రాయాన్ వెబ్ సీరీస్ లో దీపికా పదుకొనేకి పోటీగా అనన్యా పాండే నటనతోనూ అందంతోనూ మెప్పించింది. సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com